ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకారం

■ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల నియామకం ■ గ్రామాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచనలు

దోమ : ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకుంటున్న ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి కోటాజీ బొంరాస్‌పేట: తుంకిమెట్ల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీవో శ్రీదేవి ,కులకచర్ల : ఫైళ్లను పరిశీలిస్తున్న గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ మురళీధర్ మర్పల్లి: తుమ్మలపల్లి గ్రామ పంచాయతీలో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ గణేశ్

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 2: గ్రామ పంచాయతీలలో ప్రత్యేకాధికారులుగా నియమితులైన అధికారులు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పదవీకాలం గురువారంతో ముగియడంతో వారి స్థానంలో ప్రభుత్వం ప్రత్యేకాధి కారులను నియమించింది. బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లోని 47 గ్రామ పంచాయతీలకు గెజిటెడ్ హోదా కలిగిన అధికారులను ప్రత్యే కాధికారులుగా జిల్లా కలెక్టర్ నియమించారు. ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీ వో మహేశ్ కుమార్ ఇతర శాఖల అధికారులు గ్రామ పంచాయతీలకు వెళ్లి సర్పంచ్‌ల నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దేముల్: గ్రామాల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలు, అవసరాల దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది చూసుకోవాలని గిర్మాపూర్, గోపాల్‌పూర్, గొట్లపల్లి, హన్మాపూర్, ఊరెంటితండా, ఇందూర్ గ్రా మాల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ కిషన్ సూచించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించారని తెలిపారు. గ్రామాల్లో ముఖ్యంగా తాగునీరు, వీధి దీపాలు, మురుగు కాల్వలు, అంతర్గత రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ రాజూరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ధన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

మర్పల్లి: మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. మర్పల్లి–డీఎల్‌పీవోఅనిత, కొత్తాపూర్, సిరి పురం, తుమ్మలపల్లి–తహసీల్దార్‌గణేశ్,మొగిలిగుండ్ల, నర్సాపూర్, నర్సాపూర్ పెద్ద తండా, పట్లూర్–ఎంపీడీవో రాజమల్లయ్య, బిల్‌కల్, దామస్తాపూర్, గుడ్లమర్పల్లి–వసంత, దార్గులపల్లి, ఘనాపూర్, గుండ్ల మర్పల్లి–రమేశ్, బూచన్‌పల్లి, కోటమర్పల్లి, వీర్లపల్లి– సుశీల్ కుమార్, జంషాదపూర్,కల్‌ఖోడా–సాయినాథ్, కొంషట్‌పల్లి, మల్లికార్జునగిరి –జితేందర్, తిమ్మాపూర్, షాపూర్ –నరేంద్రనాథ్ రెడ్డి, పిల్లిగుండ్ల, రావులపల్లి, పంచలింగాల్, పెద్దాపూర్ గ్రామాల్లో శివకుమార్ బాధ్యతలు స్వీకరించారు.

పెద్దేముల్ : ఊరెంటి తండాలో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ కిషన్

దోమ :మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీల్లో పలు శాఖల అధికారులు విధులు నిర్వహిస్తూ.. నేటి నుంచి ప్రత్యేక అధికారులుగా అదనపు బాధ్యతలు చేపట్టారని ఎంపీడీవో జయరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి కోటాజి దోమ, పాలేపల్లి పంచాయతీల్లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు.

ఎంపీడీవో జయరాంకు బొంపల్లి, బుద్లాపూర్, దిర్సంపల్లి, దాదాపూర్ పంచాయతీలు, తహసీల్దార్ పురుషోత్తంకు గుండాల, దిర్సంపల్లి తండా, దొంగెన్కెపల్లి, దోర్నాల్‌పల్లి, గూడూరు పంచాయతీలు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులుకు అయినాపూర్, బాస్‌పల్లి, బడెంపల్లి, బట్లసందారం పంచాయతీలు, ఎంపీవో సోమలింగంకు ఖమ్మంనాచారం, కిష్టాపూర్, కొండాయపల్లి, కొత్తపల్లి, బ్రాహ్మణపల్లి, లింగన్‌పల్లి పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఎంఈవో హరిశ్చందర్‌కు మైలారం, మల్లేపల్లి, మోత్కూర్ పంచాయతీలు, ఏవో ప్రభాకర్ రావుకు ఊట్‌పల్లి, చిన్నతండా, పెద్దతండా, పల్గుతండాలకు, ఈఈ చలమారెడ్డి పోత్రేపల్లి, రాకొండా, శివారెడ్డిపల్లి పంచాయతీలు, డీవైఎస్‌వో హెచ్.రావుకు గంజిపల్లి, గొడుగోనిపల్లి, గోన్య నాయక్ తండా, గొట్లచెల్కతండా పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించగా ఆయా గ్రామ పంచాయతీల్లో బాధ్యతలు చేపట్టారని ఎంపీడీవో పేర్కొన్నారు.

కులకచర్ల: కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించామని ఎంపీడీవో నాగవేణి తెలిపారు. సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కావడంతో మండల స్థాయిలో గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని తెలిపారు.

బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఉపేందర్‌కు చౌడాపూర్, బజ్జ్యానాయక్‌తండా, అడవివెంకటాపూర్ గ్రామ పంచాయతీలు, చౌడాపూర్ తహసీల్దార్ ప్రభుకు ఈర్లవాగుతండా, బొగ్రహేమ్యతండా, గోగ్య నాయకతండా, లింగంపల్లి, ముక్తవెంకటాపూర్ గ్రామ పంచాయతీలు, అసిస్టెంట్ జియోగ్రఫిస్ట్ భాగ్యకు మందిపల్, వికలాపూర్, వాల్యానాయక్‌తండా, వీరాపూర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు నియమించినట్లు తెలిపారు. ఎంపీడీవో నాగవేణికి అల్లాపూర్, అంతారం, సాల్వీడ్, బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీలు, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ లక్ష్మయ్యకు బిందెంగడ్డ తండా, బొంరెడ్డిపల్లి, బోట్యనాయక్‌తండా గ్రామ పంచాయతీలు, ఎంఈవో అబీబ్‌హైమద్‌కు చాపలగూడెం, చెల్లాపూర్, చెరువుముందలితండా(ఎ), చెరువుముందలితండా(కె) గ్రామ పంచాయతీలు, పంచాయతీరాజ్ ఏఈ మణికుమార్‌కు ఘనాపూర్, గోరిగడ్డతండా, హన్యానాయక్‌తండా, ఇప్పాయిపల్లి, కామునిపల్లి గ్రామ పంచాయతీలు, కులకచర్ల తహసీల్దార్‌కు కులకచర్ల, లాల్‌సింగ్‌తండా, రాంపూర్ గ్రామ పంచాయతీలు, కులకచర్ల డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కుమార్‌కు ఎర్రగోవింద్‌తండా, దాస్యనాయక్‌తండా, ఎత్తుకాల్వతండా, అనంతసాగర్ గ్రామ పంచాయతీలకు నియమించామన్నారు. మండల వ్యవసాయాధికారి వీరస్వామికి కుస్మసముద్రం, రాంరెడ్డిపల్లి, బండమీదితండా, తిర్మలాపూర్ గ్రామ పంచాయతీలు, ఎంపీవో కరీంకు ముజాహిద్‌పూర్, పటేల్‌చెరువుతండా, పీరంపల్లి, పుట్టపహాడ్, రాంనగర్ గ్రామ పంచాయతీలకు నియమించామని తెలిపారు. ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. శుక్రవారం కులకచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా మురళీధర్ విధులు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ద్వారా గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

■ సీఎం రాకకోసం ముస్తాబు

కొడంగల్, ఫిబ్రవరి 2: ఈనెల ఐదో తేదీన సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు పట్టణ ముస్తాబుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలి ప్రాంతంలోని డివైడర్‌కు రంగులు వేస్తున్నారు. అదేవిధంగా రోడ్డు పాడవునా మరమ్మతు పనులు పూర్తి చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

నిల్వ ఉంచిన మాంసం విక్రయించొద్దు

దుకాణదారుతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, ఫిబ్రవరి 2 : నిల్వ ఉంచిన మాంసం విక్రయించరాదని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అశోక్ పరిగి పట్టణంలోని మాంసం, చికెన్ దుకాణాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన మాంసం విక్ర యించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా మాంసాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ, వెంకటేశ్, నాయకులు రవికుమార్ పాల్గొన్నారు.

స్పీకర్ సహకారంతో వికారాబాద్ అభివృద్ధి

సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, ఫిబ్రవరి 2 : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సారథ్యంలో వికారాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. శుక్రవారం స్పీకర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 24, 25 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్‌కుమార్‌తో కలిసి ఆమె పర్యటించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు లేని చోట నూతన రోడ్లు, డ్రైనేజీలు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, స్థానిక కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్తహర్ షరీఫ్, కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్, సామ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, యాదగిరి, జంగయ్య, దీపు, సందీప్, సురేశ్, ఇమ్రాన్, ప్రవీణ్, రహీం, చింతల శేఖర్, సాయి కుమార్ ఉన్నారు.

గోపాలమిత్రలను క్రమబద్ధీకరించాలి

వినతిపత్రాన్ని అందిస్తున్న గోపాలమిత్ర సిబ్బంది

కొడంగల్, ఫిబ్రవరి 2: పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్న గోపాల మిత్రలను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రతతో పాటు పే స్కేల్ ప్రకటించాలని కడా కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గోపాలమిత్ర జేఏసీ కన్వీనర్ యాదయ్య మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా 1530మంది గోపాల మిత్రలు విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. గోపాల మిత్రల సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా వైద్య పరీక్షలు

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజశేఖర్

వికారాబాద్, ఫిబ్రవరి 2: మా శారద దవాఖాన ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. అన్ని రకాల జ్వరాలు, బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్స్, శరీరం పై గడ్డలు, కణతలు, పైల్స్ , హెర్నియా, ఫిస్టులా, థైరాయిడ్, గొంతు నొప్పి, టాన్సిల్స్, గర్భసంచి గడ్డలు, తెల్ల బట్ట సమస్య, పక్ష వాతం, తిమ్మిర్లు, మూర్ఛ వ్యాధి, సాధారణ తలనొప్పి, మైగ్రేన్, మూత్రంలో మంట, కిడ్నీలో రాళ్లు, నడుము నొప్పి, మోకాలు, కీళ్ల నొప్పులు వంటి సమస్యలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

■ రక్తదాన శిబిరం

పెద్దేముల్, ఫిబ్రవరి 2 : పెద్దేముల్ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కా ర్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. విష్ణు అన్న యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 15 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో విష్ణు అన్న యువసేన సభ్యులు రవికిరణ్, శేఖర్, నరేశ్, అశోక్ గౌడ్, అశోక్ రెడ్డి, రాజు, వెంకట్, ఉదయ్, భానుప్రసాద్ రెడ్డి, వంశీ, శ్రీను, నరేశ్, దుర్గాప్రసాద్, గోవర్ధన్, శ్యామ్, మెడికల్ ఆఫీసర్ వాణి, స్టాఫ్ నర్స్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ శ్యాంప్రసాద్, ప్రవీణ్, శ్రీను, బీరప్ప పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెద్దేముల్, ఫిబ్రవరి 2 : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగనుందని పెద్దేముల్ మండల ఇన్‌చార్జి విద్యుత్ ఏఈ వెంకట్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాండూరులోని 220/132/33కేవీ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ నందు వివిధ రకాల మరమ్మత్తులు నిర్వహిస్తున్నందున పెద్దేముల్,బంట్వారం మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం విద్యుత్‌కు అంతరాయం కలుగనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల వినియోగ దారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

నేడు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

పెద్దేముల్, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు మండల తహసీల్దార్ కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు హాజరవుతారని, లబ్ధిదారులు నిర్ణీత సమయంలో కార్యక్రమానికి హాజరై చెక్కులను అందుకోవాలని సూచించారు.

స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

దోమ,ఫిబ్రవరి 2: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో స్కావెంజర్ పోస్టు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి హరిశ్చందర్ శుక్ర వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండి కనీస విద్యార్హత 7వ తరగతి కలిగి ఉండాలన్నారు. ఈ నెల ఐదో తేదీ ఐదు గంటల లోపు కేజీబీవీ పాఠశాలలో నేరుగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్

నందిగామ, ఫిబ్రవరి 2: నందిగామ మండలం మామిడిపల్లిలోని సీతారామచంద్రస్వామి దేవాలయానికి సంబధించిన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు దేవాదాయ శాఖ మండల ఇన్‌చార్జి కార్యనిర్వాహణ అధికారి రామశర్మ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న స్థానికులు ఈ నెల 10 లోపు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ హైదరాబాద్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రోడ్డు భద్రతపై అవగాహన

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ) : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆర్టీఏ అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం కూడా అధికారులు వాహన సేవల కోసం వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి. రమేశ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. అతివేగం ప్రాణాలు తీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా కొత్తగా లైసెన్స్ పొంది, వాహనాలు నడిపే వారు అత్యంత జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు.

రాచకొండ పరిధిలో సభలు నిషేధం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ) : రాచకొండ కమిషనరేట్ పరిధిలో అనుమతులు లేకుండా పబ్లిక్ మీటింగ్‌లు, ర్యాలీలు చేయకూడదని పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆంక్షలు విధిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు ఆయుధాలు, పేలుడు పదార్థాలు, రాళ్లు, తీసుకెళ్లడంతో పాటు రోడ్లపై జనం గుమిగూడడం, లౌడ్ స్పీకర్లు, డీజేలు, మైక్‌లు ఉయోగించడంపై కూడా నిషేధం విధించారు. ఈ ఆంక్షలు 7వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు.

పహాడీషరీఫ్ దర్గాకు దట్టి

కందుకూరు. ఫిబ్రవరి 2 : మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విజయం సాధిస్తే పహాడీ షరీఫ్‌లోని దర్గాకు దట్టి సమర్పిస్తామని బీఆర్ఎస్ మండలాధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మా దేవేందర్ మొక్కున్నారు. ఆమె విజయం సాధిం చడంతో ఇందిరమ్మ దంపతులు శుక్రవారం దర్గాకు వెళ్లి దట్టిని సమర్పించి మొక్కును చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డిని గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా చేతులెత్తిన డైరెక్టర్లు

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 2 : మండలంలోని మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిపై డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానంపై చర్చించడానికి శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీ ఎస్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి జిల్లా సహకార శాఖ అధికారి ఈశ్వరయ్య, అవిశ్వాసం ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు జయకృష్ణ (మెట్లకుంట) శ్రీనివాస్‌రెడ్డి (హుకీం పేట), శ్రీనివాస్ (తుంకిమెట్ల), రతన్‌నాయక్ (బాపల్లి తండా) సత్యమ్మ (రేగడిమైలారం), వెంకటమ్మ(దుప్‌చెర్ల)తో పాటు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వెంకటయ్యగౌడ్ (పోలేపల్లి), ఖలీల్ (దుద్యా ల),కృష్ణ (బొంరాస్‌పేట) హాజరయ్యారు. బీఆర్ఎస్‌కు చెందిన చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, వినోద, నర్సింహులు, సుభాష్‌రావు హాజరుకాలేదు. సమావేశానికి హాజరైన సభ్యులకు అవిశ్వాసం ప్రవేశపెట్టిన విషయం గురించి డీసీవో వివరించారు. తీర్మానానికి మద్దతు ఇచ్చే వారు చేతు లెత్తాలని తెలుపగా తొమ్మిది మంది డైరెక్టర్లు చేతులెత్తి సమ్మతి తెలుపడంతో అవిశ్వాసం నెగ్గినట్లు డీసీవో ఈశ్వరయ్య ప్రకటించారు. అవి శ్వాసం నెగ్గడంతో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి తన పదవిని కోల్పోయినట్లు ఆయన ప్రకటించారు. కొత్త చైర్మన్‌ను ఎప్పుడు ఎన్నుకునేది డైరెక్టర్లకు నోటీసులు అందజేసి తెలియజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్ర మంలో సహాయ డిప్యూటీ రిజిస్టార్లు విక్రం, వినయ్‌కుమార్, పీఏసీ ఎస్ సిబ్బంది రమేశ్, జనార్దన్, హన్మంతు, మండల కాంగ్రెస్ అధ్య క్షుడు నర్సింహులుగౌడ్, పార్టీ నాయకులు వెంకట్రాములు గౌడ్, రాం చంద్రారెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ చైర్మన్ ఎన్నిక

మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్ ఎన్నిక శనివారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార శాఖ అధికారి ఈశ్వరయ్య తెలిపారు. చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిపై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం శుక్రవారం నెగ్గడంతో కొత్త చైర్మన్‌ను ఎన్నుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు డైరెక్టర్లకు సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు. మెట్లకుంట డైరెక్టర్ జయకృష్ణ పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

పాగొట్టుకున్న బంగారం, వస్తువులు అప్పగింత

బాధితురాలికి సొమ్మును అప్పగిస్తున్న సీఐ శివప్రసాద్, పోలీస్ సిబ్బంది

కడ్తాల్, ఫిబ్రవరి 2: పిరమిడ్ ధ్యాన కేంద్రానికి వస్తున్న క్రమంలో పొగొట్టుకున్న విలువైన వస్తువులను మహిళకు అప్పగించారు కడ్తాల్ పోలీసులు. దీనికి సంబంధించి సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీకి చెందిన శశికళ అనే మహిళ గతేడాది డిసెంబర్ నెల 23న, కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని మహేశ్వర మహా పిరమిడ్‌లో జరుగుతున్న ధ్యాన మహాసభలకు అద్దె కారులో వస్తున్న సమయంలో విలువైన వస్తువులు పొగొట్టుకుంది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎఎస్ఐ నిరంజన్, కానిస్టేబుల్ దివ్యవాణి, సిబ్బంది దర్యాప్తు చేపట్టారు.

సాంకేతిక పరిజ్ఞానంతో కారు డ్రైవర్ నెంబర్‌ను గుర్తించిన పోలీసులు, అతడి నుంచివస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వాధీనం చేసుకున్న మూడు బంగారు ఉంగ రాలు, గోల్డ్ చైన్ లాకెట్, డైమండ్ చెవి కమ్మలు, ల్యాప్‌టాప్, చార్జర్, ఇయర్ బర్డ్స్‌ను బాధి తురాలికి అప్పగించారు. పొగొట్టుకున్న రూ.4 లక్షల విలువైన సొమ్మును తక్కువ సమయంలో తిరిగి అప్పగించిన పోలీసులకు శశికళ కృతజ్ఞతలు తెలిపారు. ముమ్మరంగా కేసును దర్యాప్తు చేపట్టి బాధితురాలికి విలువైన వస్తువులను అప్పగించినందుకుగానూ, పోలీస్ ఉన్నతాధికారులు సిబ్బందిని అభినందించిన్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హరిశంకర్‌గౌడ్, వరప్రసాద్ పాల్గొన్నారు.

పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు..

■ సర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ ముద్ద ప్ప దేశ్‌ముఖ్

సర్పంచ్‌లతో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్, ఫిబ్రవరి 2: పదవికే విరమణ అని, ప్రజాసేవకు విరమణ ఉండదని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ పేర్కొన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధితోనే సర్పంచ్‌లకు చిర కాల గుర్తింపు ఉంటుందన్నారు. ప్రస్తుతం సర్పంచ్‌లకు ఆ గౌరవం దక్కిందన్నారు. గత ఐదేండ్లలో ప్రజలకు ఎనలేని సేవలను అందించిన సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ కాలం ముగిసిందని ప్రజా సేవలకు దూరంగా ఉండవద్దని, ఎప్పటిలాగే ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజా సంక్షేమానికి పాటుపడాలని సూచించారు. చిట్లపల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అమలు చేసిన పల్లె ప్రగతితో నేడు గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు స్వచ్ఛతను సంతరించుకొన్నాయన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో పాండు, ఎంపీవో శ్రీనివాస్, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్న మా గురు ఫౌండేషన్ ప్రతినిధులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 2 : విద్యార్థులు క్రమ, శిక్షణ పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ యాదగిరి అన్నారు. పాఠశాలలో 8,9,10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు మా గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష ప్యాడ్స్, నోట్‌బుక్స్, పెన్నులు, స్కేళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కవి, అధ్యాపకులు, సామాజిక వేత్త, రచయిత సుధీర్ బిమాండ్ల ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులు పరీక్ష సామగ్రిని అందించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు వాటిని ఉపయోగించుకొని పరీక